www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న ఉదయభాస్కర్

ప్రజాశక్తి - మామిడికుదురు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా సివిల్ సప్లై అధి కారి ఉదయ భాస్కర్ విద్యార్థులకు సూచించారు. పౌష్టిక విలువలతో కూడిన పాత కాల భోజనాన్ని ప్రతీ విద్యార్థి తినాలని అన్నారు. పాశర్లపూడి హైస్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు తీరును గురువారం ఆయన పరిశీలించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. జనరల్ నాలెడ్జి, వర్తమాన విషయాలు, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. వినియోగదారులు హక్కుల గురించి వివరించి వినియోగదారులు క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగోజీరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువులపై సంస్కరణల భారం

- ఉపాధ్యాయులకు అదనపు పని
- ఎఫ్ఎ, ఎస్ఎ పరీక్షలకు బుక్‌లెట్
- మార్కుల నమోదు, స్కానింగ్ బాధ్యతలు


కాట్రేనికోన మండల వనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ రణభేరి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధ్యాయులపై కూటమి ప్రభుత్వం మరో బరువు మోపింది. మూల్యాంకనంలో నూతన విధానానికి తెర లేపింది. తాజాగా తీసుకొచ్చిన అసెస్మెంట్ బుక్‌లెట్ విధానం గుదిబండగా మారింది. వాస్తవానికి ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షలు ఏడాది పొడవునా ఉంటాయి. వీటికి సంబంధించిన జవాబు పత్రాలు, ఒఎంఆర్ షీట్లను అసెస్మెంట్ బుక్‌లెట్‌లో పొందుపర్చాలి. ఈ పరీక్షలకు సంబంధించిన వీరికి అన్ని మార్కులను ఇందులోనే నమోదు చేయాలి. ఒక్కో పరీక్షకు సంబంధించి 100 జవాబు పత్రాలను దిద్దాల్సి ఉంది. దీనిపై ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకూ ఉపాధ్యాయులు ప్రశ్నపత్రాలు తమ ఖాళీ సమయంలో వాటిని మూల్యాంకనం చేసేవారు. ఇకపై బుక్‌లెట్ రూపంలో ఇవ్వటంతో వారిపై మరింత భారం పడనుంది. నిజానికి విద్యార్థులకు ఏడాదిలో నాలుగు ఫార్మేటివ్, రెండు సమ్మేటివ్ పరీక్షలను నిర్వహిస్తుంటారు. ప్రశ్నపత్రం, ఒఎంఆర్ షీట్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందించేది. జవాబుపత్రాలను విద్యార్థులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. వీటిని టీచర్లు మూల్యాంకనం చేసి మార్కులను ఒఎంఆర్ షీట్లలో పొందుపర్చేవారు. ఆ తర్వాత జిల్లా అధికారులు స్కానింగ్ చేసి భద్రపరిచేవారు. మూల్యాంకనాన్ని మూడు రోజుల్లో పూర్తి చేయాలనే నిబంధన ఉండేది. దీంతో బోధించేందుకు ఉపాధ్యాయులకు ఎక్కువ సమయం ఉండేది. ప్రస్తుతం విద్యా సంవత్సరం నుంచి పరీక్షల విధానంలో నూతన సంస్కరణలను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల కోసం అసెస్మెంట్ బుక్‌లెట్‌ను ప్రవేశపెట్టింది. పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలు, ఒఎంఆర్ షీట్లను ఇందులో పొందుపర్చాలి. టెస్ట్ సమయంలో విద్యార్థులకు అసెస్మెంట్ బుక్‌లెట్‌ను ఇచ్చి అందులో జవాబులు రాయించాలి. ఇందులో వచ్చిన మార్కులను ఒఎంఆర్ షీట్‌లో పొందుపర్చటంతో పాటు స్కానింగ్‌ను కూడా ఉపాధ్యాయులే చేయించాలి. ఈ బుక్‌లెట్‌లో విద్యార్థి ఆధార్, యుడైస్ పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్లనూ వీరే నమోదు చేయాలి. ఈ రకంగా ఏడాదిలో సబ్జెక్టుకు 6, 7 తరగతులకు 36, 8,9,10 తరగతుల విద్యార్థులకు 42 ఒఎంఆర్ షీట్లు ఉంటాయి. విద్యా సంవత్సరం ముగిసేంత వరకూ జవాబు పత్రాలు వారికొచ్చిన మార్కులను ఇందులో నమోదు చేయాలి. వీటిని పాఠశాలల్లో భద్రపరచాలి. ఇంటికి తీసుకు వెళ్లకూడదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లీప్ యాప్‌లో ఐఎంఎర్‌సి, స్టూడెంట్స్ కిట్స్‌గా మెగా పేటిఎంలను ఉంచారు. దీంతో పాటు పాఠశాలకు ప్రతి నెలా అందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అందులోని నాణ్యతను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచించి అసెస్మెంట్ విధానానికి స్వస్థి పలికి పాత పద్ధతినే కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

యుటిఎఫ్ రణభేరి విజయవంతానికి పిలుపు

కాట్రేనికోన: ఆర్థిక, విద్యారంగ సమస్యల పరి ష్కారం కై యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈనెల 15 నుంచి 19 వరకు తలపెట్టిన రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాట్రేని కోన మండల వనరుల కేంద్రం వద్ద రణభేరి కార్యక్రమం పోస్టరను నాయకులు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ విద్యారంగంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో బోధనేతర పనులు రద్దు చేయాలని, స్వేచ్ఛ వాతావరణం లో పాఠాలు చెప్పే అవకాశం కల్పించాలని కోరారు. పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ డిఎలను, వివిధ రకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్య క్షులు ఎంకె.పేరిశెట్టి, ప్రధాన కార్యదర్శి ఎండి అబ్దుల్‌సత్తార్, బిఎస్ ఎన్.మూర్తి, జి.లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాస్, మస్తాన్ బాబా, లావరాజు, ఎన్‌విఎస్.నాయుడు, ఆర్‌విఎస్.సత్యనారాయణ, బి.సతీష్, డిపివి.ర మణ, కె.రేణుక ప్రసాద్, యు.కిరణ్, డి.వెంకటేశ్వరరావు, వి.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో భూసార పరిరక్షణ


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

సేంద్రి య వ్యవసాయ సాగు విధానాలు ద్వారా భూసారాన్ని సంరక్షించాలని రైతులకు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థాని కలెక్టరేట్ నందు జాతీయ సహజ వ్యవసాయ మిషన్ అమలులో భాగంగా ఎపి ప్రజా భాగస్వామ్య ప్రకృతి సేంద్రియ వ్యవసాయం పద్ధతులపై వ్యవ సాయ అనుబంధ విభాగాలతో కన్వర్జెన్స్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి వార్షిక కార్యాచరణ ప్రణా ళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వరి, అరటి కొబ్బరి బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగులో వీటి వినియోగాన్ని జిల్లా వ్యాప్తంగా పెంచాలని ఆయన ఆదేశించారు. ఇక భవిష్యత్తులో ప్రకృతి సహజ సిద్ధ వ్యవసాయ విధానాలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధా లుగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి మండలాలు గ్రామాలు వారీగా, పంట రకాలు వారీగా ప్రకృతి సేద్య విధానాల అమలుపై కార్యా చరణ ప్రణాళికలను రూపొందించి సమర్పించాలని అన్నారు. ప్రజా భాగ స్వామ్య ప్రకృతి వ్యవసాయ విభా గం డిపిఎం శ్రీనివాసు, అదనపు డిపిఎం సత్య నా రాయణలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తొలుతగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, జిల్లా పశు సంవర్ధక అధికారి వెంకట్రావు, డిహెచ్ఒ రమణ, ప్రకృతి సేద్య అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మిడ్డే మీల్స్ వర్కర్ల డిమాండ్


మాట్లాడుతున్న టి. నాగ వరలక్ష్మి

ప్రజాశక్తి - అమలాపురం

మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లు వేతనాలు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడు తూ దాదాపు మూడు నెలలుగా మధ్యాహ్న భోజ న పథకం కార్మికులకి వంట బిల్లులు, వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, గౌరవ వేతనంతో పని చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రతినెల వేతనాలు వంట బిల్లు చెల్లిం చాలని ఆమె డిమాండ్ చేశారు. పిల్లలకు వండి పెట్ట డానికి అప్పులు చేసుకుని, తాము బతకడా నికి కూడా అప్పులు చేసు కోవాలంటే అవస్థ పడుతున్నామని అన్నారు. అందు చేత ప్రతి నెలా ఒకటో తేదీ లోపే వేతనాలు వంట బిల్లు చెల్లించే విధంగా చూ డాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే యోగా డే, పేరెంట్స్ డే సందర్భంగా వండిపెట్టిన భోజనాల బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజనపథకం కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని యూనిఫామ్ ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథక నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి రావి చెట్టు దగ్గర నుంచి చిలకలపాడు శివారు వరకు రూ.1.14 కోట్లతో నాబార్డు నిధులతో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గురువారం ఎంపిడిఒ ఎ.రాజు స్థానిక కూట మి నాయకులతో కలిసి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి శర వేగంగా జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమ ంలో కూటమి నేతలు దొండపాటి సుబ్బరాజు, ఈదర రమేష్, పంపన అంజిబాబు, అడబాల శ్రీనివాస్, కొత్తపల్లి కష్ణ, పాలూరి బుల్లబ్బాయ, పెనుమాక నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వెలంపాలెంలో పొలంబడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వెలంపాలెం గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి టి.మణిదీప్ విచ్చేశారు.కార్యక్రమానికి సంబ ంధించి అగ్రో-ఎకోసిస్టమ్ అనాలిసిస్ గురించి చార్ట్ రూపంలో రైతులకు వివరిం చారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులకు తగు సూచనలు చేయడం, ఎరువుల వాడకం విషయంలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సొసైట్ ప్రెసిడెంట్ కూటమి నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.ప్రవీణ్‌కుమార్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆర్‌జెడి పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం ఆరోగ్య కేంద్రాన్ని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే తల్లులకు పిల్లలకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించి ఎనీమియా రక్తహీనత పై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రత్న సుధా, స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ లక్ష్మణ్, మోహన్ రావు, కళ్యాణి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి సుభాష్

నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్స్‌ల రద్దు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎరువులు, పురుగుల మందులు అమ్మే వ్యాపారస్తులు నిబంధనలు పాటిం చాలని, వాటిని అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ లు రద్దు చేస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపు రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో గడ్డి మందు తీసుకుని చనిపోయేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం పురుగుల మందు, గడ్డి మందులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతుల పాసు పుస్తకాలు చూసి మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇప్పటికే అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్‌లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. పాసు బుక్కులు, బిల్లులు లేకుండా అమ్మకాలు చేసిన షాపులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ అన్నారు. వ్యాపారులు వ్యవసాయ శాఖ అధికారులతో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో కూటమి పార్టీ నాయకులు బొండా వెంకన్న, కొత్తపల్లి మురర్జీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



అనధికార రొయ్యల చెరువులపై చర్యలు


రొయ్యలచెరువులను పరిశీలిస్తున్న అధికారుల బృందం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిబంధనలకు విరుద్ధంగా సాగు చేస్తున్న అనధికార రొయ్యల చెరువులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఫిషరీస్ జెడి వై.శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో నివాస ప్రాం తంలో అనధికార రొయ్యలసాగు జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఆక్వా అథారిటి బృందం గురువారం మండలంలోని అనధికార రొయ్యల సాగు చెరువులను పరిశీలించింది. పరిశీలనలో గుర్తించిన అనధికార రొయ్యల సాగు చెరువులను తొలగించాలని బృందం ఆదే శాలు జారీ చేసింది.గ్రామంలో చేపలు చెరువులకు అనుమతులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా రొయ్యలసాగు చేయడం వలన పరిసర ప్రాంత గ్రామంలో భూగర్భ జలాలు కలుషి తమవుతు న్నాయని అన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా వాయు, శబ్ద కాలుష్యంతో మానసిక వ్యాధుల భారిన పడుతున్నామని గ్రామస్తులు గ్రీవెన్స్‌లో చేసిన పిర్యాదుపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిషరీస్ జెడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెవెన్యూ మరియు పోలీస్ శాఖల అధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలిం చారు. అనధికార రొయ్యల సాగు చెరువుగా గుర్తించి, రొయ్యల సాగు యజ మానులను తక్షణమే సాగు చెరు వులను తొలగించాలని ఆదేశించింది. రెండు రోజుల గడు వు విధించి చెరువులను తొలగించాలని, లేని పక్షంలో అధికార యంత్రాంగమే తొలగించి, సంబంధిత సాగు రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ బృందంలో తహశీల్దార్ టి.సుభాష్ విఆర్ఒ, విఆర్ఎ, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట ఆక్వా రైతుల ధర్నా


చనిపోయిన రొయ్యలతో నిరసన తెలియజేస్తున్న ఆక్వా రైతులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రొయ్యల చెరువులకు నష్టం కలగడంతో కాట్రేనికోన విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆక్వా రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. వివరాల ప్రకారం ఓల్డ్ అయినాపురం డ్రెయిన్‌ను ఆనుకొని ఎస్‌విఎస్.రవివర్మ రొయ్యల సాగు చేస్తూ సకాలంలో విద్యుత్ బిల్లు చెల్లించినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్ను తనిఖీ చేసే అధికారులు ఏమాత్రం ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ కనెక్షన్ తొలగించారు. బిల్లు చెల్లించినట్లు ఎఇ శ్రీనివాసరావుకు వినియోగదారుడు రవివర్మ ఫోన్లో సమాచారం తెలిపినప్పటికీ స్పందించకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. దాంతో ఆక్వా రైతు రవివర్మకు మద్దతుగా ఆక్వా రైతులు సబ్ స్టేషన్ వద్దకు చేరుకుని చనిపోయిన రొయ్యలను గుమ్మం వద్ద వేసి నిరసన తెలిపారు. తాము విద్యుత్ వినియోగంతో ఆక్వా సాగు చేస్తున్నామని సకాలంలో బిల్లులు చెల్లించినప్పటికీ విద్యుత్తు నిలుపదల చేయడం ద్వారా రూ.లక్షల నష్టం వాటిలిందని ఆక్వారైతు రవివర్మ ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ ఎడిఇ రాంబాబు సంఘటన స్థలానికి చేరుకుని దురుసుగా మాట్లాడటంతో ఆక్వా రైతులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర ఆక్వా బోర్డ్ డైరెక్టర్ విత్తనాల నాగ శ్రీనివాసరావు జోక్యం చేసుకొని అధికారులతో చర్చలు జరిపారు. ఇకపై ముందస్తు సమాచారం లేకుండా ఆక్వా రంగానికి విద్యుత్ నిలుపుదల చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాంతో అంగీకరించిన ఆక్వా రైతులకు విద్యుత్ శాఖ అధికారులు మరల ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ధర్నాలో వంగా దుర్గ, బండారు ఏసు, దంతులూరి శ్రీను రాజు, బండారు విష్ణు, రంబాల శ్రీను, కొప్పెర్ల ధనబాబు, బండారు శివ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం


స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం పంచాయతీ వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతా కుమారి అధ్యక్షతన జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 78,096 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశా మని అన్నారు. ఇందులో 19,382 కార్డులు అంబా జీపేట మండలంలో పంపిణీ చేశామని అన్నారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరేటట్లు చేయ డమే స్మార్ట్ కార్డ్ ప్రక్రియ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ టిడిపి కో-కన్వీనర్ సత్య నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్టేట్ డైరెక్టర్‌లు శిరిగినీడి వెంకటేశ్వ రరావు, బొంతు పెదబాబు, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు గూడాల ఫణి, రవణం రాము, కూటమి నాయకులు డి.సాయికృష్ణ, దొమ్మేటిశ్యామ్, పత్తి దత్తుడు, పంచాయతీ కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

200 మందికి కంటి వైద్య పరీక్షలు


వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న సర్పంచ్ జయమణి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చల్లపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన వైద్యశిబిరంలో 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అమలాపురం ఎల్‌సిఎంఐకేర్, రాజమండ్రి శ్రీరామ ఐ కేర్ అండ్ రెటీనా సెంటర్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ ఇసుక పట్ల జయమణి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇసుకపట్ల రఘుబాబు, నిమ్మ కాయ ల చెల్లయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు

ఎంఎల్‌సి రాజశేఖరం పుట్టినరోజు వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండలంలో జి.వేమవరం, పలుచోట్ల గురువారం ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సొసైటి ఛైర్మన్ పెంటా రవిప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగు యువత అధ్య క్షులు కాకర్లపూడి రాజేష్ సమక్షంలో గురువారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో మద్దింశెట్టి పురుషోత్తం, చోడిశెట్టి నాగబాబు, చిక్కాల శ్రీనివాసరావు, కొండమూరి విజయబాబు, పేరాబత్తుల నాగబాబు, ముంగి కృష్ణ, లంకలపల్లి మునిరాజు, కాగిత బాలయోగి, పెద్దిరెడ్డి పెద్ద, ఈత కోట శ్రీను, మెల్లం సత్యనారాయణకు పాల్గొన్నారు.

విద్యార్హతలకు అనుగుణంగా విధులు అప్పగించాలి


పి.గన్నవరం ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి - పి.గన్నవరం

విద్యార్హతలు ఆధారంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆంక్షల కనుగుణంగా విధులు అప్పగించేలా అవకాశం కల్పించాలని పి.గన్నవరం మండల సచివాలయ ఉద్యోగులు కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జి.ఉమామహేశ్వరరావుకు గురువారం ముందస్తు ఆందోళన కార్యక్రమాల సమాచార వినతి పత్రం అందజేశారు. ఎపి విలేజ్, వార్డు సెక్రటేరియట్ ఎంప్లాయిస్, జెఎసి స్టేట్ యూనియన్ పిలుపు మేరకు ప్రధాన సమస్యలు విన్నవించారు. సోషల్ ఇంక్రిమెంట్, రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్‌ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ మార్చాలని ప్రమోషన్ చానల్స్ సీనియారిటీ జాబితా విడుదల చేయాలని ప్రధాన సమస్యలు విన్నవించారు. సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధులు నుంచి విముక్తి కల్పించాలని, సచివాలయం ఉద్యోగులను మాత శాఖలకు అప్పగించాలని అభ్యర్థించారు. ఈ వినతిపత్రం సమర్పిం చిన వారిలో మండల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

15 రోజుల్లో పరిష్కరించాలి



ఆలమూరు ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

ఆలమూరు: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని యెడల, తమ సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. వరుస సర్వే పనులతో విసిగివేశారామని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ఐక్యవేదిక సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సమయపాలన లేని వీడియో కాన్ఫరెన్స్‌ల నుంచి విముక్తి కలిగిం చాలని, నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌కు మార్చాలని, ఇతరత్రా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గురువారం మధ్యాహ్న భోజన విరామంలో ఎంపిడిఒ ఎ.రాజుకు మండలానికి చెందిన గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక సభ్యులు అందజేశారు.

108 వాహనానికి మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి, - మండపేట

స్థానిక ప్రభు త్వ ఆసుపత్రి పరిధిలో ఉన్న 108 వాహనానికి వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు అందు బాటులో తీసుకు రావా లని సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణ వేణి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో అనేకమంది ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆస్పత్రికి తీసుకువెళ్లాలంటే చుట్టుపక్కల ఉన్న ఆలమూరు, కపిలేశ్వ రపురం మండలాల నుంచి 108 వాహనాన్ని పంపిస్తున్నారని అన్నారు. ఆ వాహనం వచ్చేసరికి ఆలస్యం వ్వడం వల్ల కొంతమంది రోగులు ప్రయివేటు వాహనాలు మాట్లాడు కునే వెళ్లవలసి వస్తోందని అన్నారు. ఎక్కువ మంది రోగులు ఈ డబ్బులు ఇచ్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 108 మండపేట వాహనానికి మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆమె కోరారు.


పనులను పరిశీలిస్తున్న ఆలయ డిసి

పార్కింగ్ పనులను పరిశీలించిన డిసి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ఫిల్లింగ్ పనులను ఆలయ డిప్యూటీ కమి షనర్ నల్లం సూర్య చక్రధరరావు గురువారం పరిశీలించారు. యాత్రికులు వాహనాలను నిలుపుకునేందుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా పనులు చేపట్టాలని సిబ్బందికి ఆయన సూచించారు. యాత్రికుల తాకిడి ఎక్కువ కావడంతో లొల్ల శివారు శ్రీరామ నగర్ సమీపంలో నూతనంగా ఆరు ఎకరాలు పై పడే పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా లొల్ల రజక పేట నుంచి ఏటిగట్టు మీదుగా వాహనాలను ఈ పార్కింగ్లోకి మళ్లిస్తున్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం పశ్చిమగోదావరి జిల్లా, పెను మంత్ర గ్రామానికి చెందిన నరాలశెట్టి గిరిబాబు, మాధవి దంపతులు, వారి కుటుం బ సభ్యులు రూ.50,116, కాజులూరు మండలం ఆర్యవటంగ్రామానికి చెందిన సనపాల వెంకటేశ్వరరావు, శ్యామల దంప తులు, వారి కుటుంబ సభ్యులు రూ.51,116 విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరరావుకు అందజేశారు.

నేరాలు ఘోరాలు

ఆరు కేసుల నమోదు

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి-కత్తిపూడి రహదారిలో గురువారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఆరు కేసులు నమోదు చేసినట్లు కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అధిక లోడు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

6 ఇసుక లారీల సీజ్

ప్రజాశక్తి - గోపాలపురం

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు లారీలను జిల్లా మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. గురువారం తెల్లవారుజామున గోపాలపురంలో మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గూటాల, తాళ్లపూడి, పట్టిసీమ ఇసుక ర్యాంపుల నుండి అధిక లోడు, బిల్లులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా స్మార్ట్ కార్డుల పంపిణీ జరిగింది. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.

అమలాపురం జిల్లాలో గురువారం క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రక్రియ జిల్లా వ్యా ప్తంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో పండగ వాతా వరణం లో జరిగిందని జిల్లా పౌరసర ఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకే తికతతో ఎక్కడా ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేని విధంగా ఈ యొక్క స్మార్ట్ కార్డులను రూపక ల్పన చేసిందని రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు తీసుకునే వెసు లుబాటును కల్పించిందన్నారు.

అయినవిల్లి ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని చేపట్టిందని పి.గన్నవరం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ తెలిపారు. మండలంలోని వెలువలపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో జోగేష్, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా వనుములురావు, ప్రధాన కార్యదర్శి బడుగు వెంకటేష్, జనసేన నాయకుడు ఎం.నాగబాబు, డీలర్ ఎం.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



వెలువలపల్లిలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న భాస్కర జోగేష్

మండపేట: మండపేట మండలం మారేడుబాక లో గురువారం ప్రభుత్వం కొత్త గా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తేజేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో అవకతవకలకు చోటు లేకుండా ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, పూర్తి పారదర్శకత తో ప్రజా పంపిణీ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. తహశీల్దార్ తేజేశ్వరరావు మాట్లాడుతూ మండపేట మండలం లో అన్ని రేషన్ షాపులు వద్ద పంపిణీ చేపట్టామన్నారు. మండలం లో 25,901 కార్డులు, టౌన్ పరిధిలో 16,926 కార్డులు మొత్తం 42,827 కార్డులు ఉన్నాయన్నారు. కార్యక్రమం లో మండల పౌర సరఫరా శాఖ అధికారి పద్మ, మారేడు బాక సర్పంచ్ మటపర్తి గోవిందరాజు, టిడిపి నాయకులు పసలపూడి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీ ల్దార్ మెహర్ బాబా, అర్ఐ వాసంతి, విఆర్ఒలు, పంచాయతీ, రెవెన్యూ, సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** తహశీల్దార్ టి. రాజేశ్వరరావు, స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముదునూరి వెంకటరాజు, ముదునూరి రామబద్రి రాజు, విఆర్ఒ పరంజ్యోతి, సచివాలయ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.



మారేడుబాకలో స్మార్ట్ కార్డులను అందిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

బాలల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బ్రౌన్‌పేట జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాలల చట్టాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం రాయుడు విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఎంఇఒ-1 వై.శివరామకృష్ణ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు స్పష్టమైన లక్ష్యం ఉండాలని, బాలికలు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారి భవిష్యత్తు బంగారు బాటలు వేసేలా చూడాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని బాలికకు వివాహం జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'చలో విజయవాడను జయప్రదం చేయండి'

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న నిర్వహిస్తున్న చలో విజయవాడను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురు వారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో వడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన కూటమి పార్టీల నేతలు అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ఇప్పటికే కార్మిక శాఖ మంత్రి, డిప్యూటీ సిఎంలను కలిశామని, ముఖ్యమంత్రికి అనేకసార్లు విన్నవించా మన్నారు. ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన రాకపోవడంతో ఈ నెల 15న చలో విజయవాడ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగంలోని అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గూనూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీతాల్లో నా ప్రమేయం లేదు : పురుషోత్తం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పంచాయతీ పారిశుధ్య కార్మికుల జీతాల విషయంలో తన ప్రమేయం లేదని మండలంలోని తోటపేట గ్రామ పెద్ద దామిశెట్టి గంగాపురుషోత్తం తెలిపారు. అటకెక్కిన పారిశుధ్యం పేరుతో ప్రజాశక్తి దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనంలో పారిశుధ్య కార్మికుల జీతాలు తన వద్ద ఉన్నాయంటూ వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. పంచాయతీ గ్రామ కార్యదర్శి మణికంఠ కార్మికుల జీతాలు తీసుకువచ్చి తన దగ్గర ఉంచమన్నారని, అంతకుమించి తన ప్రమేయం లేదని ఆయన తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని తిప్పరాజుపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద బాధితుడైన గుదే బాలకృష్ణకు పలువురు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సర్పంచ్ యాల మాణిక్యాంబ భర్త ఆంజనేయవరప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యవసర వస్తువులు, కొంత నగదు అందజేశారు. అలాగే బంధన్‌పూడికి చెందిన దేగల నాగేంద్ర రూ.5 వేలు, కాజులూరుకు చెందిన సలాది నానాజీ రూ.2 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఉద్యాన వన పంటల పెంపకంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - జగ్గంపేట

తేనే తీగల పెంపకం ద్వారా జీడిమామిడి, మామిడి పంటల్లో దిగుబడి పెరుగు తుందని కలవచర్ల కెవికె శాస్త్రవేత్త ఎన్‌వి.రఘు నందన్ అన్నారు. గురువారం మండలంలోని రాజపూడిలో మామిడి, జీడి మామిడి తోటల సమగ్ర యాజమాన్య పద్ధతులు, తేనెటీగల పెంపకంపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. పండ్ల తోటల్లో తేనెటీగల బాక్సులను ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. పండ్లు దిగుబడి పెరగడంతో పాటు తేనె ద్వారా ఆదాయం వస్తుందన్నారు. అలాగే తెగుళ్ల నియంత్రణకు అనుసరించాల్సిన పద్ధతు లను వివరించారు. ఉద్యానవన శాఖ అధికారిని శ్రీవల్లి మాట్లాడుతూ తేనె టీగల బాక్సు ఏర్పాటుకు రూ. 60 వేలు ఖర్చు అవుతుందని, ఎస్‌టి రైతులకు ప్రభుత్వం ద్వారా 40 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల తేనెటీగల పెంపకం దారుడు రామరాజు, సర్పంచ్ బుసాల విష్ణు మూర్తి, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.



కలెక్టర్ మహేష్‌కుమార్‌కు ప్రసాదాలు అందజేస్తున్న ఇఒ భవాని, వాసంశెట్టి సత్యం

భీమేశ్వరస్వామిని దర్శించుకున్నకలెక్టర్

ప్రజాశక్తి - రామచంద్రపురం

కలెక్టర్ మహేష్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా గురువారం ద్రాక్షారామ భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్, ఇఒ అల్లు వెంకట దుర్గ భవాని ఆలయ మర్యాదలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, కుటుంబసభ్యులకు వేద పండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ద్రాక్షారామం విచ్చేసిన కలెక్టర్‌కు సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పట్టు వస్త్రాలు అందజేశారు. రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల, రెవెన్యూ అధికారులు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్ర రావు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు పెంకే సాంబశివరావు తదితరులు కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

15 నుంచి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి - అమలాపురం

గాలికుంటు వ్యాధి సోకకుండా పశువులకు నివారణ టీకాలను ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు నెల రోజు లపాటు అందించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయిలో వ్యాధిని అరికట్టి, పశు సంర క్షణ పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు పశు సం వర్ధక శాఖ అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో టీకాలు వేస్తూ పశు వ్యాధులను నియం త్రించాలన్నారు. పశు సంప దను పెంచ డంతో పాటు వాటి ఆరోగ్య పరిరక్షణకు పశు వైద్య సిబ్బంది నిత్యం అందు బాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచ నలు ఇవ్వాలన్నారు. జాతీ య పశువ్యాధి నియం త్రణ పథకంలో భాగంగా ఈనెల 15వ తేదీ నుంచి నెల రోజుల పాటు పశువులకు గాలి కుంటు వ్యాధి వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మం జరగనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని నిర్దేశించిన గడువు లోగా పూర్తిచే సేందుకు చొరవ చూపాల న్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి కె.వెంకట్రావు, సహాయ సంచాలకులు ఎల్.విజయ రెడ్డి, పశువైద్యాధికారులు డాక్టర్ డి.మాధవి, ఎం.నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ప్రాజెక్ట నందు సిడిపిఒ వి. వరాహలక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ నాగమణి సహకారంతో సఖి వన్ స్టాప్ సెంటర్, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఎ.అంబికా దేవి, పారామెడికల్ , కౌన్సిలర్, కేస్ వర్కర్ అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సమాజంలో అనేక చోట్ల బాల్య వివాహాలు, పోక్సో చట్టం, తదితర అంశాలను వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి అందించే సేవలు గురించి, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న జనసేన నేత శ్రీనివాస్

ప్రమాదబీమా చెక్కుల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ గురువారం రూ. 20 లక్షలు విలువైన నాలుగు కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో జనసేన క్రియాశీలక సభ్యులు ప్రమాదవశాత్తు నలుగురు మతి చెందారన్నారు. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున రూ. 20 లక్షల విలువైన నాలుగు చెక్కులను జనసేన ప్రమాద భీమా నిధుల నుంచి మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగీత సుభాష్, సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నేతలు సలాది జెపి, కొత్తపల్లి నగేష్, చల్లా బాబి, నాగిరెడ్డి మహేష్, దంగేటి బాపనయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** టేకి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు ఎం.వీర రాఘవ కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ సతీమణి అనిత చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బాధిత కుటుంబం స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించారు. సభ్యత్వం నమోదు చేయించిన వాలంటీర్ వానపల్లి దుర్గాప్రసాద్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో జనాభా పురుగుదలతో చెత్త వినియోగం అధికం అయిందన్నారు. కావున అందుకు అనుగునంగా పారిశుధ్య సిబ్బందిని పెంపుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయాలన్నారు. దీనిపై కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెలలో 20 మంది కార్మికుల్ని అదనంగా నియమిస్తామన్నారు. అందుకు సంబంధించి టెండర్లు పిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్, కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వర్రే గిరిబాబు, శివకోటి అప్పారావు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



బహూకరిస్తున్న దాతలు నెహ్రూ, నాగలక్ష్మి దంపతులు

ఆలయానికి మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రం ఆలమూరులో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్దన స్వామి ఆలయానికి స్థానిక పారిశ్రామికవేత్త, దాత వెత్సా జవహర్ లాల్ నెహ్రూ, వీర వెంకట నాగలక్ష్మి దంపతులు రూ. 22 వేలు విలువైన మైక్ సెట్ ను గురువారం బహూకరించారు. దీంతో దాతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యల మొర

ప్రజాశక్తి-పెరవలి

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి కార్చర్ల సీతారామ్ ప్రసాద్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు పలు సమస్యలను లేవనెత్తారు. గ్రామస్థాయిలో డ్రైనేజీ, మురుగునీరు పారిశుధ్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఎంపిపి సీతారామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ పద్మజ, తహశీల్దారు నిరంజన్ మండల స్థాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

పలువురికి తోట రామ్‌జీ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మల్లవరంలో ఇటీవలే మరణించిన నున్నగొప్పుల అప్పలనాయుడు కుటుంబ సభ్యులను గురువారం వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రామ్‌జీ పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు తోట బాబ్జి, పల్లెల పెంటయ్య, సేనాపతుల త్రిమూర్తులు, పైల కల్యాణ్, గుండు శివ, నరాలశెట్టి నరసయ్య, కాపవరపు ప్రసాద్, రావుల గణేష్ రాజా, పల్లెల కొండలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - కరప

అండర్ -17 విభాగంలో రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు కరప మండలం అరట్లకట్ట జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం పి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. జిల్లాస్థాయి ఫుట్ బాల్ పోటీలను రాజమహేంద్రవరం నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో 9వ తరగతి విద్యార్థులు సృజన, అపర్ణ, మాలశ్రీ తమ ప్రతిభను చాటుకోవడంతో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 22న కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. విద్యార్థులను పిఇటి జిజెఆర్ఎస్.కౌర్, ఎస్ఎంసి ఛైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మృతుని కుటుంబానికి డిటిఒ పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం యండగండి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఊక లారీ ఢీకొని కోట శ్రీనివాస్ మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పరామర్శించి అతని తల్లితండ్రులను ఓదార్చారు. కూలిపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఆ తల్లితండ్రులకు చేతికి అందివచ్చిన పెద్దకొడుకు మృతి చెందడం బాధాకరమని అన్నారు. వీరి పరిస్థితిని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి దృష్టికి తీసుకుని వెడతానని చెప్పారు. హెల్మెట్ ధరించని కారణంగా తలకు తీవ్రగాయమై మతి చెందడం బాధాకరమన్నారు. మోటార్ బైక్ లు నడిపే యువత హెల్మెట్‌ని బరువుగా కాకుండా బాధ్యతగా భావి ంచినపుడే గమ్యస్థానాన్ని సురక్షితంగా చేరుకుంటారని డిటిఒ పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్ మంగయ్య కుటుంబ సభ్యులకు శ్రీనివాస్ పరామర్శ

ప్రజాశక్తి - మామిడికుదురు

బి.దొడ్డవరానికి చెందిన వాకపల్లి వెంకట రత్నం ఇటీవల మృతి చెందారు. సోదర వియోగంతో ఉన్న మాజీ సర్పంచ్ వాకపల్లి మంగయ్య కుటుంబ సభ్యులు వీరాస్వామి, రాంబాబులను పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు గురువారం పరామర్శించారు. వైసిపి నాయకులు తోరంభాస్కర్, జక్కంపూడి వాసు, తులా గోపాలకష్ణ, నెల్లి దుర్గాప్రసాద్, విత్తనాల శేఖర్ తదితరులు వీరాస్వామి, రాంబాబులను పరామర్శించి వెంకటరత్నం చిత్రపటం వద్ద పష్ప గుత్యాలు ఉంచి నివాళులర్పించారు

జర్నలిస్ట్ సోమేష్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - అంబాజీపేట

జర్నలిస్ట్ దంగేటి సోమేశ్వరరావు (సోమేష్) అకాల మృతి పట్ల ది అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్ట్ అంబాజీపేట (తాజా ప్రెస్ క్లబ్) సంతాపం వ్యక్తం చేసింది. అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనంలో అధ్యక్షులు పళ్ల సూర్యప్రకాశరావు అధ్యక్షతన సంతాప సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేష్ చిత్రపటం వద్ద పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేసి నివాళి అర్పించారు. అనంతరం తాజా ప్రెస్ క్లబ్ సభ్యులు సమకూర్చిన నగదు సాయాన్ని కె.పెదపూడిలో ఉన్న మృతుడు సోమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సిఎన్.మూర్తి: మట్టపర్తి శ్రీనివాస్, ఐ.ప్రఫుల్ కుమార్, మద్దింశెట్టి శ్రీనివాస్, మాలే వెంకట దుర్గాప్రసాద్, కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు, జల్లి విక్టర్ కుమార్, గోసంగి శ్రీను, మైపాల నాగరాజు పాల్గొన్నారు.



మామిడి కుదురు మండల తెలగా ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గం

తెలగా ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక దీప్తి విద్యాసంస్థల ప్రాంగణంలో గురువారం తెలగా ఉద్యోగ సంక్షేమ సంఘం మామిడికుదురు మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు సంఘ పురోభివృద్ధికి కృషి చేసిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది గౌరవ అధ్యక్షులుగా వన్నెంరెడ్డి సాయిబాబా, అధ్యక్షులు గా ఎరుబండి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చిక్కం రవి కుమార్, ఆర్థిక కార్యదర్శిగా వలవల ఏడుకొండలు, గౌరవ సలహాదారులుగా ఎరుబండి వెంకట నాగ భూషణం, తోట వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొమ్ముల సూర్యనారాయణ, అదనపు కార్యదర్శిగా ఎరుబండి వెంకట సత్యనారాయణ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులంతా సంఘ పురోభివృద్ధికి కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ విద్యా సంవత్సరం లో ప్రతిభగల ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందజేయుటకు తీర్మానించారు. అర్హత కల విద్యార్థులు మండల బాధ్యులను ఈ నెల 30లోగా సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

శరవేగంగా కరిచర్లగూడెం రోడ్డు పనులు

ప్రజాశక్తి-గోపాలపురం

కరిచర్లగూడెం నుంచి సంజీవపురం వరకూ నూతన తారు రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నట్ల పంచాయతీరాజ్ డిఇఇ శ్రీనివాస్ గురువారం తెలిపారు. మండలంలోని కరిచర్లగూడెం నుంచి సంజీవపురం వరకూ 2.9 కిలోమీటర్ల నూతన తారు రోడ్డు నిర్మించేందుకు రూ.1.5 కోట్ల నాబార్డ్ నిధులతో ఇటీవల పనులు ప్రారంభించారు. కరిచర్లగూడెంలో ఎమారు 400 మీటర్ల వరకు సిమెంట్ రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు పనులను తొమ్మిది నెలలు లోపు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సుమారు 40 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.

యూరియా లభ్యతపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

యూరియా లభ్యతపై గురువారం మాచర, వాకతిప్ప, కోరుమిల్లి, గ్రామాల్లో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మం డల ప్రత్యేకా ధికారి విజయలక్ష్మి, తహశీల్దార్ జి శ్రీనివాస్, వ్యవసాయా ధికారి బి.రవి, పాల్గొని మాట్లాడుతూ రబీ సాగుకు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వరి పంటకు సంబంధించి రైతులకు మూడు విడతలగా రైతులకు యూరియా అవ సరం ఉండగా వాటిని సరఫరా చేస్తారన్నారు. మార్కెట్లో నానో యూరియా అందుబాటులో ఉందని రెండు మూడు విడతల్లో వరి పంటకు నానో యూరియా వినియోగించవచ్చిన తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు, వ్యవసాయ శాఖ, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.